


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు 8


# నైపుణ్యంతో కూడిన విద్య అవసరం

- చదువుతోనే సమాజానికి ఏమి చేయాలనే తపన ఉండాలి
- విద్య వైద్యానికే మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- వైద్య ఆరోగ్యశాఖ, మంత్రి దామోదర్ రాజనర్సింహ







**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసితో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన పనులను, చేశారు మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 10 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 1 కోటి ఐదు లక్షల 50 వేల రూపాయలతో జిల్లా కేంద్రంలోను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కళాశాల భవనానికి శంకుస్థాపన, నాగర్ కర్నూల్ పట్టణం లో 10, కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు పనులకు శంకుస్థాపన, పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థకు 10, కోట్ల రూపాయలతో శంకుస్థాపన, 3 కోట్ల, 14 లక్షల 60 వేల రూపాయల, వ్యయంతో పట్టణ పరిధిలోని కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ అధునాతన అభివృద్ధికి పనులకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక సాంకేతికతను విద్యలో వినియోగించడం వంటి చర్యల ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యా రంగం ద్వారా భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయగలమని, అదే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రతి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడటమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తోందని, అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన బోధనపై దృష్టి సారించడంతో పాటు, వైద్య రంగంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల బలోపేతమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్య ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడంతో పాటు, విద్యా సంస్థల అభివృద్ధి, నాణ్యమైన బోధన, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల విస్తరణ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా

## మున్సిపల్ కార్పొరేషన్‌లో..

# ఎన్నికల కోలాహలం



- కాంగ్రెస్, టిఆర్‌యస్‌లో పెరిగిన ఆశావహులు
- 60 డివిజన్‌లకు వందలాది మంది దరఖాస్తులు
- వార్డుల పర్యటనలో నాయకులు
- రిజర్వేషన్ ఖరారుతో బిసి నేతల హుషారు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఎన్నికల వాతావరణం నెలకొంది. పదవికాలం ముగిసిన మున్సిపాలిటిలతో పాటు కార్పోరేషన్లకు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంతో ఎన్నికల సందడి మొదలైంది. కార్పోరేషన్లు, మున్సిపాలిటిలో రిజర్వేషన్లు ఖరారు కావడంతో రాజకీయ నాయకులు హుషారులో ఉన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటి కార్పోరేషన్‌గా రూపుదిద్దు కోవడంతో ఈ సారి ఇక్కడ మేయర్, కార్పోరేటర్ల ఎన్నికలు జరగనున్నాయి. కార్పొరేషన్ మేయర్ పదవి బిసి మహిళకు రిజర్వు కావడంతో గెలుపు గుర్రాలకోసం కాంగ్రెస్, టిఆర్‌యస్ పార్టీల నాయకులు కసరత్తు ప్రారంభించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసేందుకు దరఖాస్తులు స్వీకరించగా 60 వార్డులకు గాను 300 వందలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా టిఆర్‌యస్ తరపున కూడా 250 దరఖాస్తులు వచ్చాయి. బిజెపి నుండి 200 వందల పైగా దరఖాస్తులు వచ్చాయి. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి డెడికేషన్ కమీషన్ ఇప్పటికే నివేదిక సమర్పించడం, రిజర్వేషన్లు కూడా ఖరారు అవ్వడంతో సాధ్యమైనంత త్వరలో ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపాల్ కార్పోరేషన్‌పై ఆ యా పార్టీల నేతలు కన్నేశారు. బిసి మహిళకు రిజర్వు కావడంతో మేయర్ పీఠంపై ఆశావహులు ఆసక్తి చూపిస్తున్నారు. తాజా మాజీ కౌన్సిలర్స్‌లతోపాటు పేరు ఉన్న నాయకులు

మిగతా 2లో

## మహిళల ఆర్థిక ఉన్నతే

# తెలంగాణ ప్రగతికి బాటలు వేస్తుంది

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- ప్రజా ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు : రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- పదేళ్లపాటు ప్రజలకు రేషన్ కార్డులు మరిచిన గత ప్రభుత్వం : ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి
- ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు : రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- మహిళలు ఆర్థికంగా బలోపేతం కోసం వడ్డీ లేని రుణాలు : జిల్లా కలెక్టర్. ఆదర్శ్ సురభి
- ఇందిర మహిళా శక్తి సంబరాల్లో మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మహిళల ఆర్థిక ఉన్నతే, తెలంగాణ ప్రగతికి బాటలు వేస్తుందని రాష్ట్ర లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేసేందుకు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో

మిగతా 2లో



# సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖులు






**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రభుత్వం ప్రజల మధ్య బలమైన వారధిగా నిలుస్తూ విశ్వసనీయ జర్నలిజంతో ముందుకు సాగుతున్న సూర్య దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ను సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ, పాగుంట ఆలయ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తన చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో గౌడ్ సంఘం అధ్యక్షులు బాల గౌడు చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో సర్పంచ్ కే భగవంత్ కూడా క్యాలెండర్‌ను ఆవిష్కరించి సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు. నిష్పక్షపాతమైన వార్తలతో, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్ సత్యం, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షి టీమ్ పోలీసులు




**కృష్ణ సూర్య న్యూస్ :** విద్యార్థులు ఇంటి నుండి పాఠశాలకు, పాఠశాల నుండి ఇంటికి వెళ్ళే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని లేదా షీ టీం పోలీసులకు తెలియచేయాలని షి టీమ్ పోలీసులు చెన్నయ్య తెలిపారు సోమవారం మండలంలోని గుడెబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురైతే షి టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలనిలి ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు చెన్నయ్య, జ్యోతి, కవిత ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

కూడా మేయర్, డిప్యూటి మేయర్, కార్పోరేటర్ పదవులపై గంపెడంత ఆశలు పెంచుకున్నారు. 60 డివిజన్లు విస్తరించి ఉన్న మహబూబ్‌నగర్ కార్పోరేషన్ పరిధిలో ఆయా వార్డులలో మున్సిపల్ ఎన్నికల కోసం ఆశావహులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తాం. మమ్మల్ని బలపరచండి అంటూ ప్రజలను కోరుతున్నారు. మరో ప్రక్క పార్టీ టికెట్ కోసం ఎవరికి వారుగా ప్రయత్నిస్తున్నారు. అధినాయకుల ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి మేయర్ టికెట్ కోసం పలువురు ప్రముఖులు ప్రయత్నిస్తుండడం గమనించిదగ్గ విషయం. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకొనే దిశగా ఆయా వార్డుల్లో ఆశావహులు కలివిడిగా తిరుగుతున్నారు. మొత్తంపైన మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. మరో ప్రక్క మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేన్లను బట్టి నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమౌతుంది.

# తెలంగాణ ప్రగతికి బాటలు వేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)



మహిళలకు ఇందిరా మహిళా శక్తిలో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా 2023-24, 2024-25 కి సంబంధించి 529 సంఘాలకు గానూ రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ల కిందట కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని నమ్మిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మహిళల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నారన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు తీసుకున్న సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే తీసుకున్న రుణాన్ని మాఫీ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా మరణించిన సభ్యురాలు కుటుంబా నికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా ప్రభుత్వం చేస్తుందని తెలియజేశాం ు. వీటితోపాటు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి పేదవారి పిల్లలు సైతం ఉన్నత విద్య అభ్యసించాలని సకల సౌకర్యాలతో ఉన్నత వర్గాల పిల్లలు చదివే స్థాయి విద్యను అందజేయనుందని తెలిపారు.

***ప్రజా ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు:రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి*** రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలకు పావలా వడ్డీ రుణాన్ని తీసుకువచ్చారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం ద్వారా 75% సమస్యలను తీర్చగలిగామని సగర్వంగా చెప్పారు.

***పదేళ్లపాటు ప్రజలకు రేషన్ కార్డులు మరిచిన గత ప్రభుత్వం:ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి :*** ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో గతంలో ఉన్న ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వడం మరిచిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చే ఉన్నత బాధ్యతలను మహిళలకు అప్పచెప్పమ న్నారు. అంతేకాకుండా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు బస్సులను కొని ఆర్టీసీలో పెట్టడమె కాకుండా,స్వయంగా పెట్రోల్ పంపు లను సైతం ప్రారంభిస్తున్నారన్నారు. వనపర్తి లో రూ. 5 కోట్లతో మహిళా సంఘాలకు భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి పట్టణంలో 60 కోట్ల రూపాయలతో గల్లి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఆరోగ్య సేవలను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచామన్నారు.

***ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అనేక సంక్షేమ పథకాలు:రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి :-*** రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు బ్యాంకుల్లో పిలిచి మరి రుణాలు ఇస్తున్నారని తెలిపారు. మహిళల కోసం అత్యధిక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేద మహిళ పేరుమీద ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.

***మహిళలు ఆర్థికంగా బలోపేతం కోసం వడ్డీ లేని రుణాలు:జిల్లా కలెక్టర్. ఆదర్శ్ సురభి***

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని లక్ష్యంతో వనపర్తి లో రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఇందిరమ్మ క్యాంటీన్లతోపాటు,ఇతర వ్యాపార రంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నేడు వనపర్తి పురపాలికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజి కౌన్సిలర్లు కృష్ణ, ధన లక్ష్మి, బ్రహ్మం, పరశురాం, నక్క రాములు, పాకానాటి కృష్ణ, కృష్ణయ్య యాదవ్, నాయకులు. శంకర్ ప్రసాద్, ధనలక్ష్మి,శంకర్ నాయక్ వాకిటి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతో కూడిన విద్య అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వైద్య రంగాన్ని బలోపేతం చేసి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్రంలో 109ట్రామా కేంద్రాల నిర్మాణం చేశామని, వృద్ధ తల్లిదండ్రుల కోసం 37,ప్రణామ్ కేంద్రాలు స్థాపించామని, అన్నారు. రాష్ట్రంలో 200కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. న్యూట్రిషన్ ఆహారం, స్కిల్ ఎడ్యుకేషన్ విధానం కావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని, చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో మంత్రి ముఖాముఖి అంతకుముందు పలువురు విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. జీవితంలో ఏమి సాధించాలను కుంటున్నారు, ఎలాంటి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారన్న అంశాలపై విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను వివరించారు. ఐఏఎస్, డాక్టర్లు, ఇంజనీరింగ్? రంగం, ఆర్మీ, నేవీవంటిఉన్నతస్థానాల్లోరాణించేందుకుపోటీపడుతున్నామని తెలిపారు.

●విద్యార్థుల లక్ష్యాలను సాధించుకునే విధంగా ఎలా సిద్ధం కావాలన్న అంశాలపై మంత్రి పలు సలహాలు, సూచనలు అందజేశారు. క్రమశిక్షణ, నిరంతర శ్రమ, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే విజయం సాధ్యమని పేర్కొంటూ విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించారు. ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలే నడిపిస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పాలన ముందుకు సాగుతుందని, సంక్షేమం అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేశారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం 93 కోట్ల రూపాయలను ఆర్టీసీకి చెల్లించిందని, అదేవిధంగా మూడు కోట్ల 36 లక్షల రూపాయలను పదివేల మంది ప్రజలు వినియోగించుకున్న 500 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి తోడ్పాటున అందించాలని సంకల్పంతోనే రైతులకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ చేసిందని చెప్పారు. జిల్లాలో 7119 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్లు 55 లక్షల రూపాయల వడ్డీని చెల్లించిందని, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 2500 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో పాఠశాల లను నెలకొల్పుతున్నట్లు అదే విధంగా వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాను విద్యా హబ్బుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ పట్టణంలో విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల విద్యకు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులుచేపట్టినట్లు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే నాగర్?కర్నూల్ నియోజకవర్గానికి ఇంజినీరింగ్ కళాశాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్రంలోని అత్యాధునిక హంగులతో రానున్న పది మాసాల్లోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేలినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అచ్చంపేట ఎం?ఎల్?ఏ వంశీ కృష్ణ గారు మాట్లాడుతూ మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం , విద్యా , వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు చూపెడ్తున్నారు. విధ్యార్థులకు నాణ్యమైన విధ్య ను అందించాలని మా ప్రభుత్వం ఆశిస్తుంది. భారత దేశ నిర్మాణం అంతా తరగతి గదిలో ఉంది అని అధెవిధంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని , మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. మా ప్రభుత్వం విధ్య , వైధ్య , వ్యవసాయ , మహిళ సంక్షేమ పథకాలకు అన్నింటికీ మా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో కొనసాగించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని 245 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్ల 80 లక్షల 324 వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మంత్రి, ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ ప్రజలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# దుందుభి నుండి టిప్పర్ల ఇసుక రవాణా నిలిపివేయాలి

## - ప్రజావాణిలో తహసీల్దార్‌కు దాసర్లపల్లి సర్పంచ్ ఫిర్యాదు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** మండలంలోని దాసర్లపల్లి గ్రామ పరిధిలో ఉన్న దుందుభి వాగు నుండి టిప్పర్ల ద్వారా ఇసుక తరలించడాన్ని తక్షణమే నిలిపివేయా లని దాసర్లపల్లి సర్పంచి బోధనపల్లి రమేష్ రెడ్డి, డిప్యూటీ సర్పంచి పొన్నగంటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి సునీతకు వినతిపత్రం అందజేశారు. దుందుభి వాగు నుండి భారీ టిప్పర్ల ద్వారా ఇసుకను తరలించడం వల్ల గ్రామ రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యా యని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ప్రజలు, వాహనాలపై ప్రయాణించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. బయటి ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా ఇసుక తరలించడం ఆపి, స్థానిక అవసరాల కోసం గ్రామ ట్రాక్టర్లకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని వారు కోరారు. దీనివల్ల గ్రామాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, రహదారులు దెబ్బతినకుండా ఉంటాయని వివరించారు. ఈ సమస్యపై స్పందించి ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ బోధనపల్లి రమేష్ రెడ్డి,ఉప సర్పంచ్ పొన్నగంటి శంకర్, గంగుల అమరేందర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండలంలో రోడ్డు భద్రత వారోత్సవాల



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఈరోజు ఎస్సై నాగరాజు సిబ్బందితో కలిసి తెలంగాణ రాష్ట్ర రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా పలువురు సర్పంచులు ఉపసర్పంచులు వార్డు నెంబర్లు సమక్షంలో పాల్గొన్నారు. ఎసచవతీతీచ నాగరాజు మాట్లాడుతూ ఇంటి నుండి బయటికి వెళ్లేటప్పుడు బైక్ పైన తనకు రక్షణగా తలకు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రయాణం చేయాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే మనం గమ్యం క్షేమంగా చేరాలంటే హెల్మెట్ తప్పనిసరిగా అని చెబుతూ మన కొరకు మన ఇంటి దగ్గర మన కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారు కాబట్టి మనం మన కుటుంబ సభ్యులను క్షేమంగా చూసుకోవాలంటే మనం తలకు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు.అలాగే కారు ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు.మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు అంటూ ప్రజలకు తెలియజేశారు మైనర్లకు పిల్లలకు బైకులు ఇస్తే బైకు యజమానిపై కేసు నమోదు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు,చంద్రశేఖర్ యాదవ్, కొప్పునూరు ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పెద్దదగడ గ్రామ సర్పంచ్ భాస్కర్ యాదవ్,మరియు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు కోసం..యువత రాజకీయాల్లోకి రావాలి

## - ఎండి రఫీక్‌కు టీఆర్పీ యూత్ అధ్యక్షులుగా నియామక పత్రం అందజేత

## - తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్



**మదనాపురం సూర్య:** సమాజంలో మార్పు తీసుకురావడానికి యువత కొత్త ఆలోచనలు, కొత్త నాయకత్వం వహించా లని, యువత రాజకీయాల్లోకి రావడం దేశ ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడు తుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట మండలం యూత్ అధ్యక్షులుగా ఎండి రఫీక్ ను తెలంగాణరాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ సూచనల మేరకు కొత్తకోట మున్సిపాలిటీ 3వ వార్డు ఎండి.రఫీక్ ను మండలం యూత్ అధ్యక్షులుగా నియమిస్తూ నియామకం పత్రం అందజేసిన వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ మాట్లాడుతూ యువత కొత్త ఆలోచనలు, సంకల్పంతో రాజకీయాల్లో మెరుగైన పాత్ర పోషించాలని తెలిపారు. స్థానిక ఎన్నికల నుండి మొదలుకొని చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం పెంచాలని కోరారు.

# పల్లె పాలనపై పట్టు సాధించాలి

## - ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

## - నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** సర్పంచ్ లు గ్రామంలో ప్రజలు మెచ్చేలా పాలన నిర్వహించాలని నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలని పల్లెలో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు వేసే విధంగా కృషి చేస్తు గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉంటు పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలని నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం, గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం మని, నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, సోమవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 120 నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని జే.యస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమానికి అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని నగర్ కర్నూల్, తాడూరు, బిజినపల్లి, తిమ్మాజీపేట, తెలకపల్లి 5 మండలాలకు చెందిన సుమారు 120 మంది సర్పంచులకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ శిక్షణ ద్వారా సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టాలపై సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, అలాగే విపత్తుల సమయంలో సర్పంచుల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై సర్పంచుల బాధ్యతలను వివరించనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టంలోని ప్రతి అంశంపై సర్పంచులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచులు కృషి చేయాలని, మానవత్వ కోణంతో పని చేస్తూ డిజిటల్ గవర్నెన్స్?కు తోడ్పడాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్ వంటి అంశాలపై కూడా సర్పంచులకు అవగాహన అవసరమని తెలిపారు. గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండి, పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే బాధ్యతను సర్పంచులు తమ పాలన ద్వారా నిరూపించుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి మన నాగర్ కర్నూల్ జిల్లా వాసి అని ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని గ్రామాల్లో పరిపాలన కొనసాగించాలని, దేశస్థాయి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేల తమ పరిపాలన కొనసాగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నిరుపేదల అభివృద్ధి సర్పంచుల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణమని, గ్రామ స్థాయిలో మంచి--చెడులను న్యాయంగా నిర్ణయించే బాధ్యత సర్పంచుదేనని అన్నారు. వార్డుల్లో ఓటు వేసిన వారిని, ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల అమలులో సమానంగా చూడాలని స్పష్టం చేశారు. కుల, మత, జాతి ఆధారిత రాగద్వేషాలకు తావులేకుండా పనిచేయాలని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కుల వివక్ష తొలగింపు, మూఢనమ్మకాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని తెలిపారు. వివిధ శాఖలతో సమన్వయం చేసుకొని రోడ్డు నిర్మాణాలు, ఇతర గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పోటీతత్వంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులపై కాకుండా స్వతంత్ర గుర్తుల ద్వారా నిర్వహించడం వల్ల రాజకీయాలు, గ్రూప్ తగాదాలు నివారించవచ్చన్నదే చట్టం ముఖ్య ఉద్దేశమని వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, వర్షాకాలంలో నీటి నిల్వలు తొలగించడం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను సర్పంచులు నిరంతరం చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర జాతీయ స్థాయి గుర్తింపు సాధించేలా తమ పరిపాలన కొనసాగించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ గ్రామ అభివృద్ధి, సర్పంచుల బాధ్యతలపై రూపొందించిన కరదీపికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - ధ్వజారోహణం, గోపూజ, గణపతి హోమం ప్రత్యేక పూజలు








**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంశాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి మహాభిషేకం, ధ్వాజారోహణం, అఖండ దీపారాధన, గోపూజతో పూజలను దేవాలయ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ అర్చక బృందంతో ఆలయంలో నవగ్రహ పూజలు,పుణ్య వాచనం ఇతర పూజలు నిర్వహించి అనంతరం గణపతి హోమాన్ని దొడ్ల ఈశ్వర్ రెడ్డి, ఇందుమతి దంపతులతో ప్రత్యేకంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు మంగళవారం నాడు సరస్వతి అమ్మవారి మూలవిరాట్‌కు సామూహిక అభిషేకాలు ప్రాతకాల పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఉదయం 10గంటలకు నవగ్రహ హోమము, గోకల్యాణము, గోతులాభారం, ఓంశ్రీ రక్షాకోలాట బృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు గోమాతలచే ఊరేగింపు, ప్రదోషకాల పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాస కార్యక్రమాలు ప్రతిరోజు ఉంటాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం చేశారు. భక్తులకు నిత్య అన్నప్రసాద సత్రంలో సామూహిక భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, మిడిదొడ్డి పాండు రంగయ్య,సోమిశెట్టి రవికుమార్,దొడ్ల ఇందుమతి,భూపాల్ రెడ్డి, ఆల్లంపల్లి శివకుమార్, మాధవి అర్చకులు పవన్ కుమార్ వివిధ ప్రాంతాల నుండి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మారెమ్మ గుడి పునరుద్ధరణకు కార్యాచరణ

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోనీ శ్రీ మారెమ్మ గుడి పునరుద్ధరణకు కార్యాచరణ రూపొందిస్తామని సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్ తెలిపారు.మారెమ్మ కుంటలో గత రాజుల కాలం నాటి నుండి విశేష పూజలందుకున్న,అతి పురాతనమైన.. ఎంతో మహిమాన్వితమైన శ్రీ మారెమ్మ ఆలయం ఆదరణ కరువై... నేడు శిథిలావస్థలో ఉందని ఆ ఆలయం పునరుద్ధరణ చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అయన అన్నారు. ఆలయ పునరుద్ధరణ కార్యాచరణలో భాగంగా నేడు కాలనీ పెద్దలు, ప్రజల ఆద్వర్యం లో కొబ్బరి కాయ కొట్టి ఆలయ పునరుద్ధరణ కార్యాచరణను ప్రారంభించారు. కాలనీ వాసులు.. రాజకీయ ప్రముఖులు.. పుర ప్రముఖులు.. అందరి సహాయ సహకారాల తో ఆలయానికి పునర్వైభవం తీసుకొస్తామని అన్నారు. త్వరలో ఆలయ పునరుద్ధరణ పనుల కోసం అందరి ఏకాభిప్రాయం తో ఒక కమిటీ నీ ఏర్పాటు చేసి భవిష్యత్తు



కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం బుచన్న,ఎరుకల బాలస్వామి, గంధం చెన్నయ్య, చిర్ల గోపి, గొర్ల మద్దిలేటి, నాగరాజు, మన్నెమ్, సౌమ్య, సుజాత కాలనీ వాసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
20 జనవరి 2026

## వడ్డీ లేని రుణాల చెక్కును సమర్థవంతంగా అందజేస్తాం : కలెక్టర్



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** సోమవారం హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు పై చర్చించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి డీఆర్డీవో పిడి చిన్న ఓబులేష్, అదనపు కలెక్టర్, దేవ సహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నేడు జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 254 మహిళా సంఘాలకు 70 లక్షల 80 వేల 324 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ప్రజాప్రతినిధులతో మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీల్లో మహిళా సంఘాల సభ్యుల ద్వారా పట్టణాల్లోని వార్డుల వారీగా అర్హులైన మహిళలకు అందరికీ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్, సూర్య న్యూస్:** జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్వర్ రెడ్డి దివ్యాంగ ఉద్యోగులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కందనూలు నిరంజన్ ప్రధాన కార్యదర్శి గోపాల్ కోశాధికారి హరిప్రసాద్ ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ సలహాదారు యాదగిరి ఉద్యోగులు భాగ్యలక్ష్మి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ నాయకులు



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డు కు చెందిన 30 మంది బిఆరచవతీతీచస్ పార్టీ మైనారిటీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సోఫి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఏజాస్, సతీష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు చిగుళ్లపల్లి సతీష్, జమ్ముల శ్రీకాంత్, నిజాం, అబ్దుల్ అలీం, సయ్యద్ తాయూబ్, అబ్దుల్ ఖయ్యూమ్, మాసుమ్,ఖాజా పాషా, గేసు, అబేద్, శ్రీనివాస్, నసీర్, అలీమ్, రషీద్, అన్వార్, జుబేర్, జాయిన్ ఉన్నారు.

## నూతన సంవత్సర బిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**ఆత్మకూరు/సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ఇంటిదగ్గర, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బంగారు శ్రీనివాసులు, లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపల్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## టీ.ఎల్.ఎఫ్ ఆధ్వర్యంలో ఫిజిక్స్ అరుణ్ పుస్తకాల ఆవిష్కరణ-సన్మానం



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన టీ ఎల్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ, కవి, రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ రచించిన శూన్యం-కవిత్వం, బిగ్ బ్యాంగ్ వ్యాసాల సంపుటిని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బీ-స్మార్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, టీ.ఎల్.ఎఫ్ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య సంయుక్తంగా ఆవిష్కరించి పుస్తక పరిచయ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శాస్త్రీయ స్పృహతో, దేశభక్తితో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా, ఆధునిక సాంకేతికత కనుగుణంగా నవ్యతతో కూడిన మానవీయ కోణంలో సామాజిక మార్పే లక్ష్యంగా అరుణ్ అద్భుతమైన రచనలు చేస్తున్నారనీ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రేరణ ఇచ్చే పుస్తకాలు రాయాలని అభినందిస్తూ, అరుణ్ ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల చరిత్ర కలిగిన టీ.ఎల్.ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తక పరిచయ సభను నిర్వహించడం తనకు ఎంతో సగర్వంగా వుందని, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా ఇంకా మెరుగైన రచనలు చేస్తానని, తనని ఎంతో ప్రోత్సహిస్తున్న డాక్టర్ కత్తి వెంకటస్వామి, రామకృష్ణయ్య లకు, రెండు పుస్తకాలు సమాజంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ వెనిగళ్ల రాంబాబు, రవికిరణ్ రెడ్డి, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, సంతోష్, ఎల్లన్న తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి శేఖర్ రెడ్డి, డాక్టర్ కత్తి వెంకటస్వామి, రామకృష్ణయ్య,బొల్లేపల్లి వేణు, రవి, శ్రీనివాస్ రెడ్డి, మార్కండేయ, కురుమూర్తి, సదానందం, ఫరీద్, ఆంజనేయులు తదితర బాధ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో యూరియా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ సూర్యనారాయణమ్మ
- రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేస్తాం : ఎంపీఓ శిరీష
- వెన్నచర్ల, ముష్టిపల్లి గ్రామాలలో అదనపు యూరియా కేంద్రాల ప్రారంభం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెనచర్ల గ్రామ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో యూరియా అందించాలనే ఉద్దేశంతో వెనచర్ల పీఏసీఎస్?లో అదనపు యూరియా సెల్ పాయింట్?తో పాటు ముష్టిపల్లి యూరియా సెల్ పాయింట్?ను ప్రారంభించామని ఎంపీఓ శిరీష తెలిపారు. సాగు కాలంలో ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకు యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నామని ఆమె స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంపీఓ శిరీష మాట్లాడుతూ రైతులు పంటకు అవసరమైన మోతాదులోనే యూరియాను వినియోగించాలని, అధిక వినియోగం వల్ల నేల సారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని సూచించారు. నకిలీ ఎరువులను నమ్మకుండా, కేవలం పీఏసీఎస్ కేంద్రాల నుంచే యూరియా తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.గ్రామ సర్పంచ్ సూర్యనారాయణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల సౌకర్యార్థం గ్రామ స్థాయిలోనే యూరియా పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెనచర్ల, దేవల తిరుమలాపూర్, నక్కలపల్లి గ్రామ రైతులకు వెనచర్ల పీఏసీఎస్‌లో, అలాగే ముష్టిపల్లి, మరికల్, చంద్రకల్, పెరుమాళ్లపల్లి గ్రామ రైతులకు ముష్టిపల్లి పీఏసీఎస్‌లో యూరియా అందిస్తామని తెలిపారు. రైతులు ఈ సదుపాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ సిరాజ్, ఏఈఓలు రవీందర్, తిరుపతయ్య, జావీద్, రాములు, మల్లేష్, స్వామి, వెంకటయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. యూరియా సెల్ పాయింట్ల ప్రారంభంతో సాగు పనులు సజావుగా సాగుతాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య

### - రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య దీనపత్రిక అని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేనా రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సూర్య తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసేనా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తీర్చాల్సిన అవసరం పాత్రికలపై ఉందన్నారు. వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచురిస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న సూర్య తెలుగు దినపత్రికు ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ పోతున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా పత్రిక రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని కోరారు. ప్రతినిధి. లక్ష్మణ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు స్వామి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారీ ,కాంగ్రెస్ నాయకులు.చీర్ల పాండు సాగర్, శివ, రాజు, మాసికొండ, పలువురు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను చేయాలని అర్.డి. ఓ ను ఆదేశించారు. వేదిక వద్ద త్రాగునీరు,పారిశుధ్యం నిర్వహణ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.సౌండ్, సిస్టం ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధి ప్రగతి నివేదికలు ముఖ్య అతిథి సందేశం కొరకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందచేయాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 ను వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అగ్ని ప్రమాద నివారణకు అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద చేయుటకు వివిధ శాఖల అధికారులు ఈ నెల 21 లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితా అంద చేయాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు మధు సూదన్ నాయక్, అర్.డి.ఓ నవీన్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, సి.పి.ఓ రవీందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పులుల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి : అటవీ రేంజ్ అధికారి ఈశ్వర్




**లింగాల, సూర్య న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో పులుల గణన ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని అటవీ రేంజ్ అధికారి ఈశ్వర్ తెలిపారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ -- 2026 కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో పులులు మరియు ఇతర వన్యప్రాణుల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట అటవీ డివిజన్ పరిధిలోని లింగాల అటవీ రేంజ్లో, టైగర్ లెక్కింపు నిర్వహణపై ఒక సమీక్షా అవగాహన సమావేశం లింగాలలో సోమవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అటవీ అధికారులు, వాలంటీర్లు, బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి ఈశ్వర్ మాట్లాడుతూ టైగర్ లెక్కింపు కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత, విధానాలు, భద్రతా చర్యలు మరియు ఫీల్డ్ స్థాయి అమలు విధానాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. లెక్కింపు ప్రక్రియను అత్యంత క్రమబద్ధంగా, శాస్త్రీయంగా మరియు భద్రతతో నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ది గ్రేట్ అమ్రాబాద్ టైగర్ కౌంట్ -2026 ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ అధికారిక సమాచారం మేరకు 20 జనవరి 2026 నుండి 25 జనవరి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుండి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అచ్చంపేట డివిజన్ లింగాల రేంజ్ లో చెపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 మరియు 22తేదీలలో శాకాహార జంతువుల లెక్కింపు, 23 నుండి 25 వరకు మాంసాహార జంతువుల లెక్కింపు నిర్వహించబడనున్నదని తెలిపారు. ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు, అటవీ అధికారులు, వాలంటీర్లు మరియు బేస్ క్యాంప్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఖాదర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మహిళను పరామర్శ



**వెల్దండ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ నికి చెందిన నారమ్మ ఆరోగ్యంతో. మండల కేంద్ర సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది సోమవారం విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్. మనీలా సంజీవ్ యాదవ్. పరామర్శించి వైద్య ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు అదేవిధంగా ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు ఆయన వెంట. కాంగ్రెస్ నాయకులు. జంగయ్య యాదవ్. అలీ. బద్రి. నిజాం. మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షునిగా మల్లేష్ ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నికలు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. పెద్దకొత్తపల్లి మండలం గంట్రాపల్లి గ్రామానికి చెందిన మల్లేష్?ను నాగర్ కర్నూల్ జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఏకలవ్య జాతర కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు పాల్గొన్నారు. అనంతరంలోకిని రాజు మాట్లాడుతూ ఎరుకల జాతి ఐక్యంగా నిలబడి పులే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, రాజ్యాంగ హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఎరుకల జాతిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారంటూ విమర్శించారు. ఎరుకల జాతికి సేవలందించిన కూరాకుల శ్రీనివాస్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, రాజకీయాల్లో పూర్తి స్థాయిలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు.వి. మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి. వలిగి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు. పడిగే రమేష్, జిల్లా కార్యదర్శి. ఒలిగి బాలయ్య, జిల్లా కోశాధికారి. మానపాడు గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు. నరసింహ, జిల్లా యూత్ అధ్యక్షులు. విజయకుమార్. యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి. రాగిరి నరసింహ, యూత్ జిల్లా కార్యదర్శి, కుంభ శ్రీను యూత్ జిల్లా కోశాధికారి. సురేష్గా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లెల మాధవ రెడ్డి జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకం : మంత్రి వాకిటి శ్రీహరి

- పుట్టిన భూమికి ఏదో ఒక సేవ చేయాలి అనే తపన కలిగిన వ్యక్తి మాధవరెడ్డి : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నా రెడ్డి
- మాధవరెడ్డి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవలు అందిస్తా : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- ప్రజా సేవకుడు మాధవ రెడ్డి పేరున టోర్నమెంట్‌లు నిర్వహిస్తాం : రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** న్యూరాలజిస్టుగా ఉండి సంపాదించుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ నిరాడంబర జీవితం గడిపిన జిల్లెల మాధవ రెడ్డి జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. స్వర్గీయ జిల్లెల మాధవ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 19 నుండి 21వరకు (3) రోజులు ఫుట్ బాల్ టోర్నమెంట్ ను సోమవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించగా, ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతిని వెలిగించి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నేటి సమాజంలో రాత్రికి రాత్రే సంపాదించుకొని గొప్ప వారిగా చలామణి అవుదామని అనుకుంటారు. కానీ జిల్లెల చిన్నారెడ్డి ఒక న్యూరాలజిస్టుగా ఉండి సంపాదించుకునే అవకాశాలు ఉన్న వాటిని కాదని వనపర్తి జిల్లా ప్రజలకు ఉచిత వైద్యం అందించి జిల్లా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు.

●చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా జయన్న తిర్మలాపూర్ లో పుట్టిన తన పెద్దన్న మాధవ రెడ్డి వనపర్తి లోనే 11వ తరగతి వరకు విద్యాభ్యాసాలు పూర్తి చేసి మిగతా చదువులు హైద్రాబాద్ లో చదివి వైద్య విద్య పూర్తి చేసుకున్న అతను గొప్ప ప్రజా సేవకుడని కొనియాడారు. న్యూరాలజిస్ట్ అయినా డాక్టర్ మాధవరెడ్డి వారంలో 5 రోజులు నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తూ శనివారం ఆర్టీసీ బస్సులో వనపర్తి వచ్చి సత్య సాయిబాబ గుడిలో అప్పటికే జమ అయి ఉన్న రోగులకు ఉచిత వైద్యం అందించి తిరిగి ఆదివారం సైతం వైద్యం అందించి సాయంత్రం ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ వెళ్లేవారని గుర్తు చేశారు. మాధవ రెడ్డి జీవితాన్ని వారి సేవలను చిన్నా రెడ్డి గుర్తు చేశారు.

●ఎమ్మెల్యేమాట్లాడుతూ జీవితం అంటే మాధవ రెడ్డి మాదిరి ఉండాలని, వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు నేడు నిశ్చయించుకున్నట్లు ప్రకటించారు.

●శివసేనారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గొప్ప దార్శనికుడు అయిన జి.మాధవరెడ్డి పేరున గొప్ప టోర్నమెంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

●కలెక్టర్ మాట్లాడుతూ మాధవ రెడ్డి పేరున ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్రీడాకారులు మంచి క్రీడ స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు రాజారాం ప్రకాష్, రామ్ రెడ్డి తమ పాటల ద్వారా మాధవరెడ్డి జీవితాన్ని గుర్తు చేశారు. ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుండి 12 జట్లు ఫుట్ బాల్ ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పి.డి. సురేందర్ రెడ్డి క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- ఒక కోటి ఆరు లక్షల రూపాయల చెక్కు పంపిణి
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







**కల్వకుర్తి సూర్య న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, వడ్డీ లేని రుణాలతో రాష్ట్రవ్యాప్తంగా ఒక వెయ్యి బస్సులను మహిళలకు ప్రభుత్వం అందించిందన్నారు, ప్రతి బస్సుకు 65 వేల రూపాయలు ప్రతి నెల ఆర్టీసీ చెల్లిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ వడ్డీలన్నీ ప్రభుత్వమే చెల్లిస్తూ మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుందన్నారు, 200 యూనిట్లు వరకు ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఉచిత కరెంటును అందిస్తుందన్నారు, మహిళా సంఘాలకు సోలార్ పెట్టుకోవడానికి ప్రభుత్వ ప్రోత్సహిస్తుందని, భూమి ఉన్న మహిళలు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు, పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము మహిళలను ప్రోత్సహిస్తుందన్నారు, బీద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని ఆదిశగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తే ఆ కుటుంబం ఆనందంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు, అందుకే కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ మహిళకు అవకాశం కల్పించిందన్నారు, 15 కోట్ల రూపాయలతో కల్వకుర్తి మున్సిపాలిటీలో ఇటీవల పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, గత పాలకుల అసమర్థతో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపో యిందని ఎమ్మెల్యే దుయ్యబట్టారు, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 13 నియోజవర్గాలు వంద పడకల ఆసుపత్రులు ప్రారంభమయ్యాయని, కల్వకుర్తిలో మాత్రం ప్రారంభం కాకపోవడం గత పాలకుల అలసత్వమే నని ఎమ్మెల్యే మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి పట్టణానికి దాదాపు 70 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు, వందపడకల ఆసుపత్రి పనులు కూడా ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు, సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దాలంటే మరో 100 కోట్ల రూపాయల నిధులు కావాలన్నారు, ఈ ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, అభివృద్ధి జరుగుతుందన్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతిగా అందించాలన్నారు, మున్సిపాలిటీలోని ప్రతి వార్డు లోని ప్రజల సమస్యను దగ్గరుండి చూసుకుంటానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు, అనంతరం కోటి ఆరు లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును, మహిళా సంఘాలకు ఎమ్మెల్యే అందజేశారు, అదేవిధంగా 15 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగులను ఎమ్మెల్యే అందజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, ఎజాస్, చిగుళ్లపల్లి సతీష్ కుమార్, గోరేటి శ్రీను, హనుమ నాయక్, మసూద్, జమ్మల శ్రీకాంత్, పర్షపాకుల శేఖర్, దామోదర్ గౌడ్, వర్కాల భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాహుల్, రవి గౌడ్, చిత్తారి శ్రీను, బాల్ రెడ్డి, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, రెహనా బేగం, మైబుదా, అంజలి, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యంతో పడకేసిన పారిశుధ్యం

- మురుగు కూపానికే పరిమితమైన కాలనీవాసులు
- ప్రజల సమస్యలు పట్టించుకోని పాలకులు,అధికారులు
- డ్రైనేజీ లేక ఇండ్లముందు పారుతున్న మురుగునీరు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు





**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో పాలకుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలో ముఖ్యంగా ఒకటవ వార్డు బీసీ కాలనీ మరియు ఎస్సీ కాలనీలో మురుగనీరు మొత్తం కుంటగా మారి డ్రైనేజీలో నిండుకుంది. సరైన డ్రైనేజీలు లేక మురుగు మొత్తం ఇండ్ల ముందుకు చేరడంతో కాలనీవాసులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు మారినా అభివృద్ధి మాత్రం మారడం లేదని నెట్టెంపాడు గ్రామ అభివృద్ధి అంతా శూన్యమే అని గ్రామస్తులు పాలకులపై మండిపడుతున్నారు. గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు గెలిచిన పాలకులు ప్రజల సమస్యల పట్టించుకోకుండా కేవలం అధికారం కోసం ఆరాటపడుతున్నారే తప్పా అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో గ్రామ అభివృద్ధి లోపంపై త్వరలోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## ముళ్ల పొదలు తొలగింపు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో రహదారికి ఇరువైపులా అడ్డంగా ఉన్న కంపచెట్లు , ముళ్ళ పొదల వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ సంగోళ్ళ వెంకటేష్ సొంత నిధులతో సోమవారం కంప చెట్ల,పొదలను తొలగించారు. అదేవిధంగా గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో ఏపుగా పెరిగిన ముళ్ల కంపలు,పిచ్చి మొక్కలు, తొలగించి,లోతైనా గుంతలను జెసిబి సహాయంతో పూడ్చి పరిసరాలుశుభ్రం చేయించారు. ముఖ్యంగా మురికి కాలువలో పెరుకుపోయిన చెత్త, చెదరాన్ని తొలగించి నీరు నీల్వ ఉంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో దోమల బెడద తగ్గి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందున్నారు?. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామలో నెలకొన్న సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారిస్తూ, గ్రామాలో మౌలిక వసతులు కల్పించి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఆనంతరం గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు నడుం బిగించిన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ లను గ్రామస్తులు, పలువురు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుకాణం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర అని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డిలు కొనియాడారు. సోమవారం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సూర్య దీనపత్రిక క్యాలెండర్‌ను వారు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒకశక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుందని, నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి. శ్రీనివాస్ గౌడ్, పెద్ది రాజు, మాజి పట్టణ అధ్యక్షులు. బచ్చు రాం, అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు. ప్రవీణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ కవి రచయిత యెన్నం రుక్మాంగద రెడ్డి మృతి, పలువురు నేతల. కవుల సంతాపం





**వెల్దండ. సూర్యన్యూస్:** ప్రముఖ కవి. రచయిత. ఉపన్యాసకులు. విశ్రాంత ఉపాధ్యాయులు .యెన్నం రూక్మాంగద రెడ్డి (85) సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మండల కేంద్రానికి చెందిన రుక్మాంద రెడ్డి మృతి కల్వకుర్తి నియోజకవర్గంలో సాహితీ వేత్తలను కలిచివేసింది. రుక్మాంగద రెడ్డి రాష్ట్ర స్థాయిలో అవార్డులు పొందారు. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా సాహితీ కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఒకే ఒక్కడు శ్రీశ్రీ. రుక్మాంగద రుబాయిలు. శివతత్వం. ఉరుములు మెరుపులు, వివేకానందీయం తదితర పుస్తకాలను ఆయన రచిం చారు. దశాబ్ద కాలం పాటు రెడీయోలలో పురాణ కాలక్షేపం కార్యక్రమాలను నిర్వహించారు. మృత దేహాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్. బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి లు సందర్శించి నివాళులర్పించారు. రుక్మాంగద రెడ్డి మృతి సాహితీ లోకానికి కల్వకుర్తి ప్రాంతానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆయన సేవలను పలువురు నాయకులు. కవులు. కళాకారులు కొనియాడారు. ఆయన కుమారులు యెన్నం పురుషోత్తం రెడ్డి, సురేందర్ రెడ్డి. ప్రశాంత్ రెడ్డి. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ప్రజా ప్రతినిదులు. నాయకులు యెన్నం భూపతి రెడ్డి. విజితా రెడ్డి . పాపిశెట్టి రాము. సంజీవ్ కుమార్. శేఖర్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, సదానందం గౌడ్, జంగయ్య, పుట్ట రాంరెడ్డి. నాగులు. విజేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి. శశిపాల్ రెడ్డి. హరికాంత్ రెడ్డి. కృష్ణయ్య, శ్రీను, దామోదర్ రెడ్డి. పలువురు కవులు. కళాకారులు. పాత్రికేయులు. తంబాలు తదితరులు ఉన్నారు.

## సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలగాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం రాజపేట శివారులో ఉన్న వైటీసీ భవనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులకు తమ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ శిక్షణ శిబిరాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న అన్నికీలక అంశాలను సర్పంచులు శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు. సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని, ఈ ఐదు సంవత్సరాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులందరూ తమ విధుల్ని తెలుసుకొని సమర్థవంతంగా పనిచేయాలని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తాను సర్పంచులకు ఎప్పుడు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా ఇదివరకు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వారితో కొంతసేపు నూతన సర్పంచులకు అనుభవాలను పంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గతంలో వారు సర్పంచులుగా ఉన్న సమయంలో చేసిన మంచి పనుల గురించి, విధుల పట్ల వారికున్న అవగాహన గురించి తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచులకు కలెక్టర్ శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. సమావేశంలో డీపీ ఓ తరుణ్, డిఎల్పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 100% కేవైసీ పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశానుసారము అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ డిఎసచవతీతీచ శ్రీనివాస్ మరియు డిఎం సివిల్ సప్లై రవి నాయక్ మరియు డిప్యూటీ తాసిల్దార్లు ఎన్ఫోర్స్మెంట్ సమావేశం తీసుకోవడం జరిగింది అందులో ముఖ్యంగా ఈ కేవైసీ గురించి చర్చించడం జరిగింది. మన జిల్లాలో ఇప్పటివరకు 67% ఈ కేవైసీ పూర్తి కావడం జరిగింది మిగతా 33% త్వరగా పూర్తి చేయాలని మొత్తం 100% కూడా త్వరగా పూర్తి చేయాలని రేషన్ షాప్ డీలర్స్ ను ఆదేశించడం జరిగింది. మరియు డీలర్స్ అందరూ వారి యొక్క ఎఫ్?పి షాప్ సమయ పాలన పాటించి అలాగే ప్రతి ఒక్క ఎఫ్?పి షాప్ నందు వాళ్ళ యొక్క స్టాక్ బోర్డు తప్పకుండా పెట్టగలర నీ ఎఫీషాప్ ఎవరి పేరు మీద అయితే ఆతరైజేషన్ పర్సన్ ఉంటారో వాళ్లే డీలర్షిప్ నడపాలని. ఇట్టి విషయాలపై ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు ఇన్ఫోసిమేంట్ డీటీలు మరియు రేషన్ షాప్ డీలర్స్ తో రివ్యూ చేయడం జరుగుతుందని ఆదేశిచడం జరిగింది . కావున డీలర్స్ అందరూ ఈ కేవైసీ పై శ్రద్ధ వహించి పూర్తి చేయాలని ఆదేశించారు.

## డాక్టర్ జిల్లెల్ల మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం





**గోపాలపేట సూర్య :** ప్రజా వైద్యులు డాక్టర్ జిల్లెల్ల మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి కొనియాడారు మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో డాక్టర్ మాధవరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఘాట్ దగ్గర నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ అన్న మాధవరెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి డాక్టర్ అయి ప్రజలకు ఎంతో ఉచిత సేవలు అందించారు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో పనిచేస్తూ ప్రతి ఆదివారం వనపర్తి కి ఆర్టిసి బస్సులో వచ్చి ప్రజలకు ఉచితంగా సేవలు అందించేవాడని ఆర్టీసీ బస్సులో వైద్య సేవలు అందించేవారు అని ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు ఘాటు దగ్గర ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్యా రెడ్డి చిన్నారెడ్డి సతీమణి రమాదేవి లు ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు అనంతరం గ్రామంలో ని స్వగృహం దగ్గర వృద్ధులకు మహిళలకు శాలువలు అందజేశారు ఈ ఈ కార్యక్రమంలో జి ప్రవీణ్ కుమార్ రెడ్డి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు జీ రమేష్ పర్వతాలు యాదవ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్ విఐపిసి జిల్లా అధ్యక్షులు నాగార్జున మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నరేన్ రాజా అనే రాల్ జగన్మోహన్ రెడ్డి చరణ్ గట్టు రాజు తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణానికి 50వేల రూపాయల విరాళం..

**వెల్దండ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శివాలయం ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఫుడ్ కమిషన్ చైర్మన్. గోలి శ్రీనివాస్ రెడ్డి. 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో. ప్రభాకర్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. డీలర్ మైసయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యులు భీమయ్య గౌడ్. లాలయ్య. రమేష్. సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జంగం శివ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్సై జలంధర్ రెడ్డి



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో విలువైన నాలుగు సీసీ కెమెరాలు స్థానిక మండల కాంగ్రెస్ నాయకుడు జంగం




శివ సహకారంతో ఏర్పాటు చేయగా సోమవారం ఎస్సై జలంధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శివ మాదిరిగా అందరూ సమాజ సేవలో భాగం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి సాగర్ మండల నాయకులు వాకిటి నరేష్ కొత్త రాములు వార్డు సభ్యులు తన్వీర్ అహ్మద్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ను ఆకస్మిక తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి

**సూర్య మేజర్న్యూస్:** మండలకేంద్రంలోని 108/102 అంబులెన్స్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు, మందులను పరిశీలించడం జరిగింది. 108 అంబులెన్స్ ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్నవారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ, ఆసుపత్రికి,



తరలిస్తున్నామని, పేర్కొన్నారు. 102 అమ్మఒడి అంబులెన్సులు గర్భిణీ స్త్రీలు పరీక్షలు నిమిత్తం వాడుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర దించడానికి మరియు, ఐదుసంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను వాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఈఉచిత అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెహబూబ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ పైలెట్ రాఘవేంద్ర. పాల్గొన్నారు.

## శ్రీ వేమన భగవాన్ జయంతి సందర్భంగా ఘనంగా వేమన ప్రతిమ ఊరేగింపు



**కొత్తకోట సూర్య న్యూస్:** కొత్తకోట పట్టణంలో త్రైత సిద్ధాంతము వారి ఆధ్వర్యంలో శ్రీ వేమన భగవాన్ జయంతిని పురస్కరించుకుని ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక కొత్తకోట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర స్వామి గుడి నుండి భవాని మాత గుడి వరకు శ్రీ వేమన భగవాన్ ప్రతిమతో శోభాయాత్ర (విగ్రహ ఊరేగింపు) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, కొత్తకోట మండల టీఆరచవతీతీచస్ పార్టీ యువజన అధ్యక్షులు పసుపుల నెహ్రూ పాల్గొన్నారు. అలాగే టీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, జగతి నాయుడు, కవీందర్ రెడ్డి, ఎం.డి. వహీద్ తదితరులు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

## బాధిత కుటుంబానికి 20వేల ఆర్థిక సాయం అందజేత



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి సోమవారం రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు, గ్రామానికి చెందిన దాది మల్లమల్లేష్ 35 సంవత్సరాలు ఇటీవల చని పోయారు, భవనాలు పెయింటర్స్ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 20 వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు, సంఘం కన్వీనర్ విష్ణు, పుల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి. ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా లింగాల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మగ్దుంపూర్ ఎక్స్?రోడ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లింగాల పోలీస్ స్టేషన్ ఎస్?ఐ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. అలాగే వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మైనర్స్ వాహనాలు ఇవ్వవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మగ్గంపూర్ గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, డిప్యూటీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల పోలీస్ అధికారులు, స్థానిక యువత, వాహనదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యానర్లు, ప్లకార్డుల ద్వారా రోడ్డు భద్రత సందేశాలను ప్రజలకు వివరించినారు మరియు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడిపిన వ్యక్తులకు అభినందనలు తెలిపినారు.

## రోడ్డు భద్రత నియమాల పై అవగాహన -ఎస్సై నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని టైరోడ్డ్ జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృష్ణ ఎస్సై ఎసచవతీతీచం నవీద్ ఆధ్వర్యంలో సోమవారం వాహనదారూలకు డ్రైవర్లకు, ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని తెలిపారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ తప్పక వినియోగించాలని, ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రాంగ్ రూట్?లో వెళ్లకుండా ఉండడం, రాత్రి వేళల్లో లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పోలీస్ శాఖ లక్ష్యం శిక్ష విధించడం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడటమేనని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తే జీవన భద్రత

### "కంబాళపూర్‌లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఎస్సై హిమబిందు ఘాటైన హెచ్చరికలు"

### "మద్యం మత్తులో డ్రైవింగ్?..కుటుంబాలకు తీరని విషాదం"



**శ్రీరంగాపూర్, సూర్య న్యూస్:** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జాగ్రత్తే జీవన భద్రతగా అనే నినాదాలతో రోడ్డుపై బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని శ్రీరంగాపూర్ ఎసచవతీతీచ హిమబిందు అన్నారు. శ్రీరంగాపురం పోలీస్ స్టేషన్ సిబ్బందితో కంబాళపూర్?లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఎస్సై హిమబిందు రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని కంబాళపూర్? గ్రామంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై హిమబిందు ఆధ్వర్యంలో గ్రామంలోని మెయిన్? రోడ్డుపై వాహనదారులు, గ్రామస్తులను ఒకచోట చేర్చి రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ సవివరంగా అవగాహన కల్పించారు. ప్రతి రోజు రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలు, వాటి వెనుక ఉన్న కారణాలు, చిన్న అజాగ్రత్తలు ఎలా పెద్ద ప్రాణనష్టాలకు దారితీస్తున్నాయో ఉదాహరణలతో వివరించారు. హెల్మెట్? తప్పనిసరిగా ధరించాలి, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించకూడదు, అధిక వేగం ప్రమాదాలకు ఆహ్వానం పలికినట్టేనని స్పష్టం చేశారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో సీట్?బెల్ట్? తప్పనిసరి అని, ట్రాఫిక్? సిగ్నల్స్? పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జరిగే ఘోర ప్రమాదాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఒక తండ్రి తన కుమారుడు 18 ఏళ్ల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ తన దారిలో రోడ్డుపై పోతుంటే వెనకాల నుంచి మరో వ్యక్తి మద్యం మత్తులో డ్రైవింగ్? చేయడంతో ఆ జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఘటనను కళ్లముందు ఉంచుతూ బాధాకరంగా వివరించారు. ఆ తండ్రి మాటలు అక్కడ ఉన్న వారందరినీ కలచివేసి, క్షణకాలం నిశ్శబ్దం అలముకుంది. ఈ విషాద ఘటన ప్రతి ఒక్కరికీ గుణపాఠంగా నిలిచింది. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ... "రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి వాహనదారుడి బాధ్యత, హెల్మెట్? పెట్టుకున్నా నిర్లక్ష్యంగా నడిపితే ప్రమాదం తప్పదు, మద్యం మత్తులో డ్రైవింగ్? చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టంగా తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ ఆచరించి, ప్రమాదరహిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో కంబాళపూర్? గ్రామ సర్పంచ్?, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పోలీస్? సిబ్బంది పాల్గొన్నారు. బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరమని ఈ కార్యక్రమం బలంగా చాటి చెప్పిందినీ పలువురు కాలనీవాసులు గ్రామస్తులు అన్నారు.

## నిజమైన కళాకారులకు న్యాయం చేయాలి. జిల్లా ఇన్చార్జి తగిలి రామచందర్.

### తెలంగాణ నిరుద్యోగ కళాకారుల పోరు దీక్ష గోడపత్రిక విడుదల.

**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం తెలంగాణ నిరుద్యోగ కళాకారుల పోరు దీక్ష గోడపత్రికను జిల్లా ఇన్?చార్జి తగిలి రామచందర్



సీనియర్ కళాకారులు కాటేపాగ నరసింహ, తుపాకుల వెంకటేష్, యాదగిరి, చెల్లెపాటి విష్ణు, శ్రావణ్ కుమార్?లతో కలిసి విడుదల చేశారు.అనంతరం తగిలి రామచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాలుకు గజ్జ కట్టి, ఊరు ఊరుకు తిరుగుతూ పాటలు పాడి, ఆటలు ఆడి ప్రజలను చైతన్యవంతులను చేసిన నిజమైన కళాకారులకు ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తనకు ఇష్టం వచ్చిన రీతిలో కేవలం 550 మందినే ఉద్యోగాల్లోకి తీసుకుని మిగతా కళాకారులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. 'తెలంగాణ సాంస్కృతిక సారథి' పేరుతో ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకున్నా, వాస్తవానికి అసలైన కళాకారులను పక్కన పెట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిజమైన కళాకారులకు న్యాయం చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా కళాకారుల ఉద్యోగాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు కలగాలనే ఉద్దేశంతో తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సభను ఈ నెల 20వ తేదీన హైదరాబాద్?లోని ఇందిరా పార్క్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇది నిజమైన కళాకారుల ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేసే సభ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా కళాకారులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మార్చాల గ్రామంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చెన్నకేశవ ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ చెన్నకేశవ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పాఠశాల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



**వంగూరు సూర్య న్యూస్ :** టిపిఎస్ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్రవిద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో జరుగుతున్న టీపీఎస్ భవననిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. టీపీఎస్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావడానికి ఇంజనీర్స్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీ మోహనా చారి పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అంకు సురేందర్ కమిటీ సభ్యులు ఇంజమూరు గణేష్ శంకర్ యాదవ్ రామ్ లచ్చి సంబంధిత శాఖల అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : సర్పంచ్ ఎడ్ల శంకర్



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ వారు నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వాటిని అరికట్టే విధంగా కృషి చేయాలని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ వారు బాల్య వివాహల నిర్మూలన పై ప్రజలకు అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని వాటిని అరికట్టే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. ఉప సర్పంచ్ మమత, జిల్లా ఉమెన్ వెల్ఫేర్ అథారిటీ వారు గీత, మంజుల, బుచ్చిరెడ్డి, వేణుగోపాల్, ఈశ్వరప్ప, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే జిల్లాలను కోల్పోయినట్లే

- జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా?
- బిఆర్ఎస్ పార్టీని పతనం చేయడం నీతరం కాదు
- ఏ రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు
- ముప్పై ఏండ్లలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం కాంగ్రెస్, టీడీపీ రూ. 2700 కోట్లు ఖర్చు మాత్రమే
- రెండున్నర కాలంలోనే మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి సాగునీరు అందించాం
- మీడియా సమావేశంలో సీఎం.రేవంత్ రెడ్డిపై మాజి మంత్రి నిరంజన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ప్రతిపక్ష పార్టీ గద్దెలు కూల్చండి అనడం విద్వేషాలు రెచ్చగొట్టడమేనని. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవని... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే జిల్లాలను కోల్పోయినట్లేనని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి సీఎం. రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో బిఆర్ఎస్ ముఖ్యనాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే... సీఎం.రేవంత్ రెడ్డి పదవికి కళంకం తెచ్చే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేదని.. రెండో సారి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకిసిగ్గు, శరంఉంటే మారిన 10ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలు పెట్టాలని.. అప్పుడు ఎవరి గద్దెలు కూల్చాలో ప్రజలు నిర్ణయిస్తారని ఎద్దేవా చేశారు. ముప్పై ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంకోసం 2700 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని.. రెండున్నర ఏండ్ల కాలంలో మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి సాగు నీరు అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.రూ.32000 కోట్ల పాలమూరు- రంగారెడ్డి పనులు పూర్తి చేశామని.. అందుకు రూ.27000 కోట్ల బిల్లులు ఇచ్చినామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తట్ట మన్ను కూడా తీయలేదని.. కేవలం రూ. 5వేలకోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని..తెలంగాణ ప్రజల పక్షాన నిలబడలేదు కాబట్టే... ఇక్కడ కనుమరుగు అయిందన్నారు. యాసంగి ప్రారంభమై నెల రోజులు అవుతున్న..శాటిలైట్ సర్వే పేరుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.జిల్లాలు తీసేస్తానని సీఎం మాట్లాడటం ఏమిటని జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా?అని ప్రశ్నించారు.భవిష్యత్తు తెలంగాణ కోసం గొప్ప నిర్మాణాలు చేయడానికి నీకు విజన్ లేదని,జిల్లాల జోలికి వస్తే ప్రజలు నాలుకలు కోస్తారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జిల్లాల రద్దుకు అధికారం ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడా? రెండేళ్లు దాటిన... కేసీఆర్ ఇచ్చిన 40వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం తప్పా.. కొత్తగా మీరు 10వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య, రమేష్ గౌడ్, కరుణశ్రీ, నందిమల్ల అశోక్, మాజీ జెడ్పిటిసిలు రఘుపతిరెడ్డి, భీమన్న, మాజీ ఎంపిపి కృష్ణా నాయక్, జగదీశ్వర్ రెడ్డి, కురుమూర్తి యాదవ్, గంధంపరం జ్యోతి, మాణిక్యం, వేణుగోపాల్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, చిట్యాలరాము, మందరాము, సుబ్బు, అలీమ్, తదితరులు ఉన్నారు.

# నూతన సర్పంచుల శిక్షణా తరగతులను ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** గ్రామ పంచాయతీల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని గ్రామాలలో ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి శిక్షణ తరగతులను ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లు గ్రామంలో ప్రజలు మెచ్చేలా పాలన చేయాలి, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి. నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి. పల్లె పాలనపై పట్టు సాధించాలి. పల్లెలో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు, గ్రామాల్లోని సర్పంచులు గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. మొదటి విడతగా శిక్షణ తరగతులు జనవరి 19 నుండి 23 వరకు నిర్వహించనున్నారు. మొదటి విడతగా హన్వాడ, మహమ్మదాబాద్, మహబూబ్ నగర్, గండీడ్ మండలాల సర్పంచుల పాల్గొంటారు. ఈ శిక్షణలో సర్పంచులకు, 8 మంది మాస్టర్ ట్రైనర్లు శిక్షణ తరగతులను నిర్వహిస్తారు. శిక్షణలో సర్పంచులు నిర్వహించవసిన విధులు, నెరవేర్చాల్సిన బాధ్యతలు, గ్రామ పంచాయతీ యొక్క బడ్జెట్ , పరిపాలన, తదితర విషయాల మీద శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, పర్యవేక్షించారు. ఇంచార్జి డి పి ఓ వెంకట రెడ్డి, ట్రైనీ డి పి ఓ నిఖిల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరును నాశనం పట్టించింది ఈ తోడు దొంగలే

- అన్యాయం చేసి అబద్ధాలాడితే ప్రజలు సహించరు
- బిజెపినీ విమర్శించే అర్హత ఎస్ ఆర్ రెడ్డికి లేదు
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఇద్దరు తోడు దొంగలతో ఉమ్మడి పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసింది బి ఆర్ ఎస్,కాంగ్రెస్ అని బిజెపి రాష్ట్రసీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ .మండిపడ్డారు.సోమవారం నారాయణ పేట లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు కంచె శ్రీనివాసులు,జిల్లా ప్రధా న కార్యదర్శి లక్ష్మీశ్యామ్,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములుతో కలిసి మాట్లాడు తు కమిషన్ల కోసం తప్పిస్తే వారికి పాలమూరు జిల్లా ప్రజ ల కష్టాలు పట్టవని విమర్శిం చారు.అంతకు మించి జిల్లా కేంద్రాన్ని అన్ని రంగాల్లో విస్మ రించి ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కానీ జిల్లాకు అన్నివిదాల అన్యాయం చేసి ఎప్పుడూ ప్రజల సమస్యలు పట్టించుకొని మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్ రెడ్డి అప్పుడపుడు పత్రికతో మాట్లాడుతూ బిజెపి నీ నిందించడం పనిగా పెట్టు కున్నారని విమర్శించారు.బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను డి పి ఆర్ లేకుండా మొదలు పెట్టీ 30 వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టి పంపిణీ కాల్వలు లేకుం డా కమిషన్లు మెక్కి పాలమూ




రు ను ఎడారి చేశారని అన్నారు.నారాయణపేట పట్టణ విషయానికి వస్తే నాడు ఎస్ ఆర్ రెడ్డి పట్టణానికి వచ్చిన అభివృద్ధి పనులు తోడేస్తే నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే షాడో ఎమ్మెల్యేలు తూడ్చేస్తున్నారని అన్నా రు.ఇక్కడ ఏర్పాటు కావల సిన పనులను మొత్తం కొడం గల్ కు తరలించారని అన్నా రు.బి ఆర్ ఎస్ కాంగ్రెస్ కలిసి 70 వేల జనాభా ఉన్న పట్ట ణంలో ప్రజలకు వైద్యం అంద కుండా ఆస్పత్రిని లేకుండా చేశారని అన్నారు.జిల్లా సాధ నలో ఎస్ ఎస్ రెడ్డి ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు.బిజెపి కార్యకర్తలు రక్తం చిందిస్తే జిల్లా ఏర్పడిందని అన్నారు. ఇప్పుడేమో జిల్లా తొలగిస్తే అగ్గి రాజేస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్నాడని విమర్శిం చారు.నారాయణపేట జోలికి ఎవరు వచ్చిన బిజెపి చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశా రు.ఇక్కడి నుంచి తరలించిన అన్ని అభివృద్ధి పనులను తిరిగి బిజెపి తీసుకువ స్తుందని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించే అర్హత ఎస్ ఆర్ రెడ్డి కి లేదని అన్నా రు.బి జె పి ఎప్పుడూ ఎవ రితో కలవలేదని బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు ఏం ఐ ఎం తో జట్టు కట్టి రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నా యని అన్నారు.మీ కుటిల రాజకీయ నీతిని ప్రజలు గ్రహించారని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి నీ ప్రజలు గెలిపిస్తారని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757